


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 25 ఆగస్టు 2025 పేజీలు 9


### సత్యాగ్రహ దీక్షతో

# 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తాం



- 42 శాతం రిజర్వేషన్లను పార్టీల పరంగా ఖండిస్తున్నాం
- జీవో జారీ చేసి ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలి
- ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కాంగ్రెస్
- మరో మారు బీసీ బిల్లును గవర్నర్‌కు పంపాలి
- అడ్డంకులు వస్తే సుప్రీంకోర్టులో మాండమస్ పిటిషన్ వేయాలి
- కేంద్రంపై వ్యతిరేక ప్రచారం చేస్తే సహించం
- ఇందిరా సహాని కేసును గుర్తించాలి
- రిజర్వేషన్ల అమలుకు న్యాయమైన , చట్టపరమైన అవరోధాలు లేవు
- కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి
- అన్ని పార్టీల మద్దతుతో రిజర్వేషన్లను అమలు చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పార్టీలపరంగా రిజర్వే షన్ల కల్పనను మానుకొని చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించాలంటు నేడు ధర్నా చౌక్ లో చేపట్టే సత్యాగ్రహ దీక్షకు పార్టీలకు అతీతంగా, సంఘాలకు అతీతంగా బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. అసెంబ్లీని మరో మారు అత్యవసర సమావేశ రిచి, రిజర్వేషన్ల బిల్లును మరో సారి గవర్నర్ కు పంపితే తప్పక ఆమోదిస్తాడని, దీని ద్వారా జీవో జారీ చేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళవచ్చునని ఆయ న కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో 18 బీసీ సంఘాల సమావేశం, సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి లతో కలిసి మాట్లాడారు. పార్టీల పరంగా 42% రిజర్వేషన్లను ఖండిస్తున్నామని, చట్టబద్ధ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8 నెలలుగా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, రకరకాల వాదనలను తెరపైకి తెస్తుందని ఆందోళన

మిగతా 2లో

### కేసీఆర్ పాలనలోనే

# హైదరాబాద్ అభివృద్ధి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు పదవులకు రాజీనామా చేసి ఉప ఎన్నికల్లో గెలవాలి...కేటీఆర్ డిమాండ్
- రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా'



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, దమ్ముంటే ఉప ఎన్నికల్లో పోటీ చేసి తిరిగి గెలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు.వారికి నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే తక్షణమే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి, ఉప ఎన్నికలను ఎదుర్కొని గెలవాలని ఆయన సవాల్ విసిరారు. ఆదివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

మిగతా 2లో



### ఓటు వేసే సమయంలో ఒక్క సారి

# మాగంటి గోపీనాథ్‌ను గుర్తు చేసుకోండి

- తలసాని శ్రీనివాస్ యాదవ్
- గత 15 యేండ్లుగా జూబ్లీహిల్స్ ప్రజల సంక్షేమానికి పాటు పడిన నాయకులు మాగంటి గోపీనాథ్ – కృష్ణా రావు




ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్. మీ నాయకుడు అకాల మరణంతో వస్తున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ఓటు వేసే సమయంలో ఒక్కసారి మాగంటి గోపీనాథ్‌ను గుర్తు చేసుకోవాలని మాజి మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రజలను వేడుకున్నారు. డివిజన్ పరిధిలోని మెజిస్టిక్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో అలాగే రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్ ప్లేగ్రౌండ్ ఆదివారం నిర్వహించిన మాగంటి గోపీనాథ్ సంతాప సభలో తలసాని మట్లాడుతూ గోపీనాథ్ అంటే ఇక్కడి ప్రజలకు

మిగతా 2లో

# స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలి

- బీజేపీ బలోపేతానికి, సమాజాభివృద్ధికి సోషల్ మీడియా పదునైన ఆయుధంగా వినియోగించాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



హయత్? నగర్?, మేజర్? న్యూస్? : దేశమంతా బీజేపీ వైపు చూస్తుందని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీలు ఈటల రాజేందర్, కె.లక్మణ్ అన్నారు. ఎల్బీనగర్ లోని ఒక ఫంక్షన్ హాల్ లో బీజేపీకి చెందిన సోషల్ మీడియా, ఐటీ విభాగాల ప్రతినిధులకు ఆదివారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, ఎంపీలు ఈటల రాజేందర్, కె.లక్మణ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

మిగతా 2లో

# 27న 1రూపాయికే మట్టి గణపతుల పంపిణీ

- విగ్రహం ఎత్తులో పోటీ వద్దు – అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీ పడదాం
- రామాయలం వేదికగా భక్తులకు 6 అంగుళాల నుంచి 6 అడుగుల గణపతి విగ్రహాలు అందుబాటులో
- జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః పూర్వీకుల ఆశయాలను విషయాలను గ్రహించిన జాగృతి అభ్యుదయ సంఘం 16 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ ప్రత్యేకించి వినాయక చవితి సందర్భంగా ప్రతి సంవత్సరం కొన్ని వేల మంది భక్తులకు 1/ రూపాయికే పర్యావరణ మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తుందని అందులో భాగంగానే ఈనెల 27వ తేదీ పండుగ రోజు వనస్థలిపురంలోని మొదటి ముద్ద వద్ద 1 రూపాయికే మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపడుతుందని జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ తెలిపారు. ఏ సామాజిక కార్యక్రమం ఐనా విజయవంతం కావాలంటే సమాజం తోడు కూడా ఉండాలని, ప్రకృతికి సంబందించిన విషయాల్లో ఆ సహాకారం అంతంత మాత్రమే ఉండడం కారణంగా కార్యక్రమం స్వయం పోషణ నిమిత్తం వాపారంగా చేయవలసిన అవసరం ఏర్పడిందని, సంవత్సరం పొడవునా అనేక కార్యక్రమాల ద్వారా పంచ భూతాలను కాపాడుకోవాలనే మా తాపత్రయాన్ని భక్తులు అర్ధం చూసుకొని సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, ఈ వ్యాపారం ద్వారా స్థానిక చేతి వృత్తుల వారితో పాటు అనేక మంది కార్మిక కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని వచ్చిన ఆదాయంతో ఒక్క రూపాయికే 40/ రూపాయల విలువ చేసే మట్టి గణపతి విగ్రహాలు కొన్ని వేలు పంచడం, చెట్లు నాటి పెంచడం, పిచ్చుక గూళ్ళు, బట్ట సంచులు, తులసి, ఉసిరి లాంటి ఔషద మొక్కలు కొన్ని లక్షలు పంచడం అవగాహనా ప్రచార కార్యక్రమాలు చేయడం లాంటివి చేయగలుగుతున్నామని భావన శ్రీనివాస్ వివరించారు. అందులో భాగంగానే భక్తులకు సరసమైన ధరలతో 6 అంగుళాల నుండి 6 అడుగుల ఎత్తు వరకు మట్టి విగ్రహాలతో పాటు విగ్రహాలు తయారు చేసే మౌల్డ్స్ కూడా ఈ సంవత్సరం వనస్థలిపురం గురుద్వారా రోడ్‌లోని రామాలయం వేదికగా అందుబాటులో ఉన్నాయని, విగ్రహాల కొరకు 8686259007 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఈ సందర్భంగా భావన శ్రీనివాస్ తెలిపారు.

# కేసీఆర్ పాలనలోనే హైదరాబాద్ అభివృద్ధి

**మొదటి పేజి తరువాయి :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 20 నెలల పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకొని ఉప ఎన్నికలకు రావాలని, ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో ఓటమి భయం మొదలైందని కేటీఆర్ అన్నారు. అందుకే వారు రాజీనామా చేసేందుకు వెనుకాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల బ్లాక్‌మెయిల్ దందాల కోసమే 'హైడ్రా' వ్యవస్థ పనిచేస్తోందని, దాని ఆగడాల వల్ల ఒకప్పుడు దేశానికే తలమానికంగా ఉన్న హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుప్పకూలిపోయిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు కంటే, రేవంత్ రెడ్డి కేవలం 20 నెలల కాలంలోనే ఎక్కువ అప్పులు చేశారని విమర్శించారు. అభివృద్ధి గురించి మాట్లాడే ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా అని కేటీఆర్ నిలదీశారు.గతంలో కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. 2014లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్‌ఎస్‌కు కేవలం ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నప్పటికీ, కేసీఆర్ నాయకత్వంలో ఆరు నెలల్లో విద్యుత్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. దీంతో నగరంలో ఇన్వర్టర్లు, జనరేటర్ల అవసరమే లేకుండా పోయిందన్నారు. కులం, మతం, ప్రాంతం పేరుతో రాజకీయాలు చేయకుండా హైదరాబాద్‌ను అన్ని వర్గాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉండేలా అభివృద్ధి చేశామని చెప్పారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ పండుగలకు సమ ప్రాధాన్యత ఇస్తూ మతసామరస్యాన్ని కాపాడామని అన్నారు. అందుకే 2023 ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా గులాబీ జెండాకే పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. పార్టీ మారిన వారంతా ప్రజల కోసం కాదని, కేవలం తమ స్వార్థ ప్రయోజనాలు, ఆర్థిక లాభాల కోసమే కాంగ్రెస్‌లో చేరారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా ప్రజలకు మేలు చేసి ఉంటే, ఉప ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం టైంపాస్ మాటలు చెబుతూ, కేసీఆర్‌పైన, తనపైన కేసులు పెడతామని పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. నాయకులు పార్టీని మోసం చేసి వెళ్లినా, బీఆర్‌ఎస్ కార్యకర్తలు మాత్రం గులాబీ జెండాను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలి

**మొదటి పేజి తరువాయి :**


బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. సోషల్ మీడియా పదునైన ఆయుధమని, దానిని బీజేపీ బలోపేతానికి, సమాజాభివృద్ధికి వినియోగించాలని సూచించారు. బీజేపీని విమర్శిస్తూ బీసీ రిజర్వేషన్ అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ గురించి సోషల్ మీడియాలో చెడుగా ప్రచారం ఎవరు చేస్తున్నారో గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకునే విధంగా పనిచేసే పని చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని ఆరోపించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇస్తున్న పీఎం కిసాన్ యోజన రైతులందరికీ వస్తున్నదని, మరి రాష్ట్రంలో రైతుబంధు మాత్రం అందరికీ ఇవ్వడం లేదని విమర్శించారు. పార్టీ అంతర్గత విషయాలను తప్పుగా రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చి, గెలిచాక ఇవ్వకపోవడం దుర్మార్గ చర్యగా భావిస్తున్నామని తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. సమాచార వ్యాప్తిలో సోషల్ మీడియా, ఐటీ, మీడియా పాత్ర చాలా ముఖ్యమైనవి అన్నారు. అబద్ధాలు, మోసాల మీద బతికే వారిని బట్టబయలు చేసేది సోషల్ మీడియానే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటానికి సమాచారం తెలిసి ఉండాలి, వెంటనే స్పందించే నైపుణ్యం, క్రియేటివిటీ ఉండాలి. తక్కువ సమయంలో, తక్కువ లైన్లలో ఎక్కువ కంటెంట్ సృష్టించగలిగే వారే సమర్థవంతమైన యోధులని అన్నారు. సోషల్ మీడియా డబుల్ ఎడ్జ్ స్వోర్డ్ లాంటిదని, అది శత్రువుపై ప్రయోగించాలి తప్పా, మనలో మనమే విభజన చేసుకోవడానికి వాడకూడదని సూచించారు. సోషల్ మీడియా వారియర్ల చేతిలోని మొబైల్ ఫోన్, వారి మెదడు ఎఫెక్టివ్‌గా పనిచేస్తేనే ఫలితం వస్తుంది. అసెంబ్లీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ వ్యవస్థలన్నీ సమగ్రంగా పనిచేస్తేనే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73, 74 ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధి కొనసాగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఓటమి భయంతో జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు. ప్రజలు ఇప్పటికీ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోని చీకటి అన్యాయాలను మరిచిపోలేదన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలందరూ చౌరస్తాలో ఉన్నారని, వారికి మార్గదర్శనం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా, మీడియా మీదే ఉందని సూచించారు. గ్రామాల్లో రోడ్లు, శ్మశానవాటికలు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, రైతు వేదికలు ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మాణమయ్యాయని తెలిపారు. కానీ "సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది" అన్నట్లు, కేంద్రం ఇచ్చిన నిధులను గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తమవిగా చెప్పుకుంటున్నాయని విమర్శించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ కింద కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తోంది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర నిధులతోనే జరుగుతున్నాయి. అభివృద్ధి కొనసాగాలంటే, రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని, ఇందు కోసం మీరందరూ ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ సోషల్ మీడియా జాతీయ అధికార ప్రతినిధి ప్రేమ్ శుక్లాజీ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరగబోతున్నాయని, ఇందులో విజయం సాధించాలన్నారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.

.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయలేదని, ఈ విషయాన్ని బిజెపి మీడియా, సోషల్ మీడియా ద్వారా రాష్ట్ర ప్రజలలోకి తీసుకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని, అత్యధిక క్రిమినల్ కేసులు నమోదైన వ్యక్తిగా సీఎం రేవంత్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల పేరుతో, అందులో 10 శాతం ముస్లింలకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారని, దీనిని బీజేపీ అడ్డుకుంటుందని తెలిపారు. వర్క్ షాప్ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రతినిధులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

# సత్యాగ్రహ దీక్షతో 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తాం

**మొదటి పేజి తరువాయి :**వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వడానికి ఇష్టం లేకనే ఈ జాప్యానికి తెరలేపిందని తెలిపారు. కేంద్రంపై నెపాన్ని నెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తే సహించమని హెచ్చరించారు. రిజర్వేషన్ల కల్పన రాష్ట్రాల పరిధిగా రాజ్యాంగం స్పష్టంగా చెప్పిందని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లలో 50% సీలింగ్ ను అధిగమించినప్పుడు ,బీసీల రిజర్వేషన్లకు ఎందుకు సాధ్యపడదని ప్రశ్నించారు. ఎంపరికల్ డేటా ఉన్నప్పుడు ఇందిరా సహాని కేసు ప్రకారం 50% సీలింగ్ ఎత్తేయవచ్చునని చెప్పారు. ఎవరైనా కోర్టుకు వెళ్లినా.. డేటా ఉన్నందువల్ల రిజర్వేషన్లకు ఆటంకం ఉండదని గుర్తు చేశారు. అవసరమైతే మాండమ్యాస్ పిటిషన్ సుప్రీంకోర్టులో వేసి జీవో జారీ తో ఎన్నికలు జరపవచ్చునని వెల్లడించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఇవేవీ పట్టనట్టుగా బిజెపి పై నెట్టి తప్పించుకునే ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలన్నారు. అన్ని పార్టీల మద్దతును కూడగట్టి 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. నీల వెంకటేష్ మాట్లాడుతూ.. పార్టీలపరంగా రిజర్వేషన్లు వద్దని రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లు బీసీలకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ ప్రజా సమితి అధ్యక్షుడు మణికంఠ తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు శ్రీ రాజేందర్ బీసీ పొలిటికల్ జేఏసీ నేత రాజు ఓయూ బిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు నిఖిల్ పటేల్, బీసీ సంఘం అధ్యక్షుడు రామ్ దేవ్ మోడీ ,ఎంబీసీ సంఘం చైర్మన్ నిమ్మల వీరన్న, అనురాధ గౌడ్, సుప్రజ, పద్మజ, జల్లా నరేందర్, రాజు నేత తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసే సమయంలో ఒక్క సారి
# మాగంటి గోపీనాథ్‌ను గుర్తు చేసుకోండి




**మొదటి పేజి తరువాయి :** ఒక ధైర్యం, కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న రాష్ట్ర ప్రజలు నేడు ఇంటి ఖర్చులకు కూడా దబ్బులు లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 200 వందలు ఉన్న చోట 2 వెయిల పింఛన్లు అందజేసిన కేసీఆర్‌కి ఇంత కాలం అయినా ఎన్నికల సమయంలో 4 వెయిల పింఛన్లు ఇస్తామని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని గ్రహించాలని గర్తు చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణా రావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా మీ సంక్షేమం, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తపించిన నాయకులు మాగంటి గోపీనాథ్. ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ఆయన కుటంబాన్ని ఎదుర్కోవడానికి ముగ్గురు మంత్రులు, కార్పొరేషన్ చైర్మెన్లు అష్ట కష్టాలు పడుతున్నారు. కాంగ్రెస్,బీజేపి పార్టీల మోసపూరిత మాటలు నమ్మకుండ రానున్న ఎన్నికల్లో కారు పార్టీకి ఓటు వేసి వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది. పింఛన్లతో పాటు ఆరు గ్యారెంటీల హామీలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే వృదా అవుతుంది ఉచిత త్రాగు నీరు స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు వసులు చేయడం దీనికి నిదర్శనం, కులమతాలకతీతంగా హిందు, ముస్లిం, క్రిస్టియన్ అను తేడా లేకుండా అన్ని పండుగలకు తన సొంత ఖర్చుతో బహుమతులు అందజేయడం లాంటి సంఘటలను గుర్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మాజి మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించడానికి కేసీఆర్ చేసిన పోరాటం, అనంతరం ముఖ్యమంత్రిగా ఆయన అమలు పరిచిన సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషి ప్రజలు ఎన్నటికి మరిచిపోలేరు. మోసపూరిత మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి నేడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ విషయం గ్రహించి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపులో తోడుగా ఉండాలని పిలుపునిచ్చారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునిత మాట్లాడుతూ మీ నాయకుని అడుగుజాడలో ముందుకు సాగుతూ అన్ని వెళల మీకు అండగా ఉంటాను రానున్న ఎన్నికల్లో మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలకు, పార్టీ నేతలకు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రహ్మత్‌నగర్ డివిజన్ ఇన్‌చార్జ్ ఎంఎల్‌సీ రవిందర్ రావు, మాజి విప్ వినయ్ భాస్కర్,,మాజి ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు దేద్వీప్య రావు, రాజ్‌కుమార్ పటేల్, రవిందర్, సిరిషా బాబు రావు, సబియా బేగం, మాజి కార్పొరేటర్ షఫి, నేతలు డి.సంజీవ, షరీఫ్ ఖురేషి, సోయల్, పెద్ద సంఖ్యలో పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అబ్బురపరుస్తున్న అందమైన గణపతులు

- నారాయణగూడ వైఎంసిఏలో కొలువైన విగ్రహాలు
- అందుబాటులో 1 నుంచి 12 అడుగుల విగ్రహాలు
- రంగురంగుల, రకరకాల రూపాలలో గణపయ్యలు
- అపురూప గణపతులను చూసి అబ్బురపడుతున్న విగ్రహ ప్రియులు
- నగరం నలుమూలల నుంచి కదిలి వస్తున్న కష్టమర్లు
- రెప్పపాటులో విగ్రహాల తరలింపు షురూ..
- చూసేందుకు తండోపతండాలుగా వస్తున్న గణపతి భక్తులు
- మహారాష్ట్ర, సోలాపూర్, మరికొన్ని రాష్ట్రాల నుంచి విగ్రహాల రాక
- సరసమైన ధరలు, మన్నికకు ప్రతిరూపంగా నిలుస్తున్న విగ్రహాలు
- నగరంలో ఎక్కడ దొరకని విగ్రహాలు ఇక్కడే ఉన్నాయి
- ఆలస్యం వద్దు.. నచ్చిన గణపయ్యను తీసుకువెళ్లండి







హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మరొక మూడు రోజుల్లో వినాయక పండగ ప్రారంభం. నగరంలో గణేశుని పండగ కుల మతాల కతీతంగా జరుపుకునే అతిపెద్ద పండగ. వినాయక చవితి అంటేనే గణపయ్య విగ్రహాలతో ఘనంగా జరిపే పండగ. భక్తులు పోటీలు పడి, సాటి లేని విగ్రహాలను తమ బస్తీలలో ప్రతిష్టిస్తూ ఉంటారు. నచ్చిన విగ్రహం కోసం నగరమంతా జల్లెడ పట్టి, శ్రమ కోర్చి మరి తమ బస్తీకి తరలించకపోతారు. రేటు ఎంతైనా .. కోరిన విగ్రహాన్ని సాధించేవరకు లెక్క చేయను. ఏడాదికి ఏడాది మించిన విగ్రహాల ప్రతిష్టాపనే ధ్యేయంగా భక్తులు పోటీ పడుతుంటారు. నారాయణగూడ లోని వైఎన్ సి ఎ చౌరస్తాలో ఉన్న శాంతి థియేటర్లో ప్రస్తుతం భక్తుల మనసులను దోచే వేల కొలది రంగురంగుల, విభిన్న రూపాలలో గణేశుని విగ్రహాలు అందుబాటులో ఉన్నాయి. ఒక్కసారి వచ్చి చూడాలే గాని, మనసు మీ చేతిలో ఉంటే ఒట్టు. నగరం నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివచ్చి.. నచ్చిన విగ్రహాలని క్షణాల్లో తమ బస్తీలకు నడిపించకపోతున్నారు. అందరికీ అందుబాటులో ఉన్న, సరసమైన ధరలు, మనసును దోచే రంగులు, విభిన్న గణపయ్య రూపాలతో విగ్రహాలు భక్తుల మనసులను దోస్తున్నాయి. నచ్చిన విగ్రహాన్ని పొందేందుకు భక్తులు సైతం పోటీ పడుతున్నారు. వినాయక నవరాత్రులను నచ్చిన రూపంలో ఘనంగా కొలిచేందుకు భక్తులు పోటీ పడుతున్నారు. ఎప్పుడు లేని విధంగా అతి తక్కువ ధరల్లో విగ్రహాలు లభిస్తుండడంతో కస్టమర్లు వేలాదిగా తరలివస్తున్నారు. వందల రూపాలలో ఉన్న గణేశుని మహాత్మ్యాన్ని చూసి తరించేందుకు చిన్న ,పెద్ద అనే తేడా లేకుండా ఈ ప్రాంతానికి తరలివస్తుండడం ఆశ్చర్యంగా అనిపిస్తుంది. వచ్చిన భక్తులు నచ్చిన గణపతునితో ఫోటోలు దిగి సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం కూడా గొప్పగా భావిస్తున్నారు. విభిన్న రూపాలలో ఉన్న గణపయ్య విగ్రహాలు నగరంలో ఎక్కడ లభించడం లేదని కస్టమర్లు చెబుతుండడం వినేవారికి అనుభూతిని కల్పిస్తుంది. నగరం నడిబొడ్డు నుంచే కాకుండా శివారులలో ఉన్న భక్తుల సైతం విగ్రహాల కోసం వైఎంసిఏ ప్రాంతానికి రావడం గొప్ప విశేషం. విభిన్న రంగులు, కొత్త కొత్త డిజైన్లు, మనసును ఆకట్టుకునే రూపాలు, నాణ్యతలో రాజీ పడని విషయమే కస్టమర్ల ఆకర్షణకు కేంద్రంగా నిలుస్తుంది. కనుక ఆలస్యం చేయకుండా కోరిన గణపతుల కోసం భక్తులు వైఎంసిఏ ప్రాంతానికి వచ్చి విగ్రహాలను కొని తీసుకువెళ్లవచ్చునని నిర్వాహకులు పేర్కొన్నారు

## ఇద్దరు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాల అందజేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్, గౌతం నగర్ డివిజన్ లకు చెందిన ఇద్దరు లబ్దిదారు లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ కు సంబం ధించిన ఎల్ ఓ సీ పత్రాలను ఆదివారం మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. ఇందులో ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్కు చెందిన మల్లి కార్జున్ కు రూ. 2,00,000, గౌతంనగర్ డివి జన్కు చెందిన ప్రియాంకకు రూ. 2,50,000 మంజూరైనాయి. వీరు ఇటీవల అనారోగ్యం తో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో వారు సీఎం ఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా, పరిశీలించి న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వారి ఆరో గ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సీఎం ఆ ర్ఎఫ్ ఎల్ ఓ సీ పత్రాలను మంజూరు చేశా రు. తమకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేసిన ముఖ్యమంత్రి ఏ.రే వంత్ రెడ్డికి, సహకరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి లబ్ధిదారులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాముయాద వ్, మండలి చిన్న యాదవ్, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొలిశెట్టి సంజయ్‌కి అభినందనల వెల్లువ

### శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించిన యు 5 ఎ ది ప్లానెట్ ఆఫ్ ఆర్ట్స్

### యు 5 ఎ వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపిన సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ కు అభినందనల వెల్లువ కొనసాగుతుంది. సంజయ్‌కుమార్ పుట్టినరోజును పురస్కరించుకొని యు 5 ఎ ది ప్లానెట్ ఆఫ్ ఆర్ట్స్ యొక్క ప్రధాన నిర్వహణ, సృజనాత్మక బృందం, సహాయక సభ్యులు, విధ్యార్థులు ప్రత్యేక ఆసక్తి చూపి సంజయ్‌కమార్ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం వనస్థలిపురం సచివాలయనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పక్కన ఉన్న వారి అకాడమీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంజయ్‌తో కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటు సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం అందిస్తున్న సంజయ్‌కుమార్ లాంటి సేవకులను సత్కరించుకోవడం తమ బాధ్యత అని శ్రీనివాస్ తెలిపారు. యు 5 ఎ ది ప్లానెట్ ఆఫ్ ఆర్ట్స్ వారి అభిమానానికి సంజయ్‌కుమార్ స్పందిస్తు తనపై అభిమానంతో నా పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉందంటు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలిపారు. ఈ అందమైన క్షణాలను నా జీవిత కాలం జ్ఞాపకాలుగా బధ్రపరుచుకుంటానని సంజయ్ పేర్కొన్నారు. పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన యు 5 ఎ కంటెంట్ సృష్టికర్త, క్రియేటివ్ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాస్, యు 5 ఎ ది ప్లానెట్ ఆఫ్ ఆర్ట్స్ అడ్మినిస్ట్రేటివ్ హెడ్, ఆర్ట్



ట్రైనర్ సిహెచ్. వింధ్యారాణి, వారి బృందానికి వి.ఎన్ ఇంటర్నేషనల్ మార్షల్ అర్ట్స్ అకాడమీ చైర్మన్ వి. నరేందర్‌గౌడ్, అమ్ము ఈవెంట్స్ ప్రొప్రైటర్ మువ్వల వెంకట్రావు, బాబ్లీ లకు సంజయ్‌కుమార్ దన్యవాదాలు తెలిపారు.

## 27 నుంచి శంకరమఠంలో శ్రీ శక్తి గణపతి నవరాత్రి మహోత్సవాలు

నల్లకుంట, మేజర్ న్యూస్: నల్లకుంటలోని శంకరమఠంలో ఈనెల 27వ తేదీ నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు శ్రీ శక్తి గణపతి నవరాత్రి మహోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు శంకరమఠం ధర్మాధికారి చింతలపాటి శ్రీనివాసమూర్తి మూర్తి ఆదివారం మేజర్ న్యూస్ కు తెలిపారు.ప్రతి రోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు "శ్రీ గణేశ వైభవం" పై శ్రీ మల్లాది వెంకట రామనాథ శర్మ ప్రవచన కార్యక్రమము జరుగుతుందని వివరించారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### బీజేపీ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాల్సిందేనని బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన, ఏఈ మధురి మతో కలిసి మౌలాలి డివిజన్ పరిధి లోని మారుతీ నగర్ లో చేపట్టిన మెయిన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భం గా గున్నాల చంద్రశేఖర్ యాదవ్ మాట్లా డుతూ, కాలనీల ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా సాధ్యమైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకుని రావాలని కోరారు.

## త్వరలో వరుణ్ డెవలపర్స్ నూతన ప్రాజెక్ట్ ప్రారంభం

### ఆవిష్కరణకు డిప్యూటీ స్పీకర్‌ను ఆహ్వానించిన డా. రమేష్‌నాయుడు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃత్వరలో ప్రారంభం కానున్న వరుణ్ డెవలపర్స్ వారి నూతన ప్రాజెక్ట్ లాంచింగ్ కార్యక్రమానికి హాజరు కావాలంటు వరుణ్ డెవలపర్స్ ప్రతినిధులు తెలంగాణ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ జటోత్ డా. రామ చంద్ర నాయక్‌ను కోరారు. ఈ మేరకు వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు, క్రియేటివ్ హెడ్ సిహెచ్. శ్రీనివాస్‌లు జూబ్లీహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద డిప్యూటీ స్పీకర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రియల్ రంగానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్లాట్లు, విల్లాలు, భూముల పై ఇన్వెస్ట్ చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ సూచించారని డా. రమేష్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు, క్రియేటివ్ హెడ్ శ్రీనివాస్, మార్కెంటింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు

### నిమ్మల రామకృష్ణ గౌడ్



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశం ను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ హఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నేత నిమ్మల రామకృష్ణ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలి అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. మల్కాజి గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం ఆమె , డివిజన్ పరిధిలోని గౌతంనగర్ చౌరస్తా నుండి రైల్వే గేట్ వరకు ఏడు లక్షల రూపాయల వ్యయంతో చేపట్ట నున్న రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభిం చారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారంతో గౌతమ్ నగర్ డివిజన్ సమగ్రా భివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విరాట్ విశ్వకర్మ హస్తిన స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా సత్య నారాయణ చారి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :విరాట్ విశ్వకర్మ హస్తినా స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం హస్తినాపురం ఈస్ట్ నంది హిల్స్ లోని కార్యాలయంలో జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర స్వర్ణకార సంఘం వ్యవస్థాపకులు మహేశ్వరం %ఎం% జగదీశ్వర చారి, ప్రస్తుత అధ్యక్షులు వింజమూరి రాఘవాచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామదాసు లక్ష్మణ చారి, కార్యదర్శి రాగ ఫన్నీ సతీష్ చారి, ఎలక్షన్ కన్వీనర్ సుంకోజు కృష్ణమాచారి, రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు నెల్లోజు సెల్వా చారి లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. నూతన కార్యవర్గ అధ్యక్షులు ఆర్. సత్యనారాయణ చారి, ప్రధాన కారదర్శి సి.హెచ్.రామాచారి,
కోశాధికారి ఎన్. ఆనందాచారి లతో ఎలక్షన్ కన్వీనర్ సుంకోజు కృష్ణమాచారి ప్రమాణం స్వీకారం చేయించి సభాముఖంగా బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో గౌరవప్రదమైన పదవులను అందించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ, సంఘం బలోపేతానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నామినేటెడ్ పోస్టుల సభ్యులు ప్రమాణ స్వీకారం గావించారు.గౌరవ అధ్యక్షులు పెరికేటి వెంకటా చారి, ఉపాధ్యక్షులు జి. చంద్రశేఖర్ చారి,కె. పాండురంగాచారి, బి. జగదీశ్వరా చారి,, వడ్ల రవిచారి, బి. చక్రం చారి, కె. భాస్కరావారీ, కార్యనిర్వాహక కార్యదర్శులు బి. లక్ష్మణ్ చారి, పి. సంతోష్ చారి, రాఘవాచారి, ఎ. మనోహర చారి, సహాయ కార్యదర్శులు: టి. చంద్రశేఖరా చారి, వి. పాండురంగాచారి, రత్నాకర్ చారి, నామినేటెడ్ సభ్యులు గౌరవ సలహాదారులు ఎమ్. జగదీశ్వరా చారి, మారోజు రమేష్ చారి, ఎమ్. ఎన్. చారి, డాఎం విద్యాధరా చారి, పి.భాస్కర్ చారి , జి. శ్రీనివాసులు చారి, ఎస్. శ్రీముంత్ చారి, వై గోపాల్ చారి, ఎస్. పోతులూరీ చారి, ఎమ్. శివరామా చారి, ఎస్. రామా చారి, కె. శంకర్ ఛారి, టి. కిశోర్ చారి, బి. రాజు చారి, కె. సురేష్ చారి, రామాచారి లు ప్రమాణం చేశారు.


# మేజర్ ధ్యాన్‌చంద్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపికైన మేజర్ కేఏ శివప్రసాద్



హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవం ను ఘనంగా నిర్వ హించనున్నామని రాజ్ నారా యణ ముదిరాజ్ తెలిపారు. అంతర్జాతీయ హాకీ క్రీడా కారుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని జరిపే జాతీయ క్రీడా దినోత్సవం లో 42 సంవ త్సరాలుగా క్రీడారంగం, ఎన్సీసీ రంగంలో సేవలందిస్తున్న మేజర్ శివప్రసాద్ కు మేజర్ ధ్యాన్చన్ ఎక్సెల్లెన్సి అవార్డు 20 25 ఉదయం 11 గంటలకు హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం శాలువా, జ్ఞాపిక పూలమాల, ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించి అవార్డు ప్రధానం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త,పర్యావరణవేత్త మరియు జాతీయ పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి సలహాదారులు లైన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రత్యేక అతిథులుగా హాజరుకానున్నారు.

మేజర్ కె ఏ శివప్రసాద్ గత 42 సంవత్సరాలుగా క్రీడ, ఎన్సిసి రంగంలలో సేవలందించారని తెలిపారు. ఢిల్లీ రిపబ్లిక్ డే పర్యటకు రెండుసార్లు,కేదార్నాథ్కు ట్రిక్కింగ్ క్యామ్ చేశారు, 27 సార్లు రక్తదానం చేసి జాతీయ అవార్డును అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ చెస్ట్ ను ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీకి తీసుకెళ్లి ఒకసారి బంగారు పతకం, మూడుసార్లు వెండి పతకం, ఐదుసార్లు కాంస్య పథకం గెలుచుకున్నారు. ఉస్మానియా జట్టును మలేషియా వియత్నం, దుబాయ్ మరియు మనీ లాకు ప్రపంచ విశ్వవిద్యాలయాలకు తీసుకెళ్లారు. ఇండియన్ సొసైటీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ మేనేజ్మెంట్ కు ఉపాధ్యక్షులుగా ఉన్నారు. బ్యాంకాక్, బీజింగ్, హాంకాంగ్ , బెర్లిన్ ,మాస్కోలో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు హాజరయ్యారు. చదరంగంలో అంతర్జాతీయ మధ్యవర్తిగా అబుదాబి , ఫిలిప్పీన్స్, తెహరాన్ లో పనిచేశారు. తెలంగాణ చెస్ మొదటి అంతర్జాతీయ ఆర్బిటర్గా నిలిచారు. ప్రస్తుతం స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు

# గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో... చిన్నారులకు ఆటల పోటీలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: రాబోయే గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజీవ్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీ చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఏజ్ గ్రూపుల వారీగా చిన్నారులను ఎంపిక చేసి కాలనీ ప్లే గ్రౌండ్‌లో రన్నింగ్ రేస్ పోటీలు ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ నేతలు, కాలనీ పెద్దలు కలిసి ఉత్సవాల బోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ పెద్దలు ఎన్.ఎస్.రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బిల్డర్ మూర్తి, బద్రుద్దీన్, ఉత్సవ కమిటీ నేతలు కిలారి మనోహర్, బాపయ్య చౌదరి, రజిని, సుబ్బ రాఘవయ్య, మోహన్‌రావు, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ





# వైష్ణవి నాట్య ప్రతిభ..!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : కళా విజయలక్ష్మి ఫణిరాజు నిర్వహణలో గాన నాట్య కవితా మాలిక సుమనోహర సౌరభవేళ వేడుక జరిగింది.నిర్వాహకురాలు కళా విజయ లక్ష్మి ఫణిరాజు డా. ఆలపాటి కళా వీ ఎస్ జనార్ధన మూర్తి అతిథులుగా పాల్గొన్నారు.కళా వైష్ణవి 8వ.తరగతి శ్రీ చైతన్య స్కూల్.నాట్య గురువు పి.జ్వాలాముఖి.గాంధీనగర్ బ్యాంక్ ఆఫ్ బరోడా కాలనీ కి చెందిన కే.మానస చక్రపాణి సత్య శిరీష ల కుమార్తె కళా వైష్ణవి.ఈ వేడుకలో ఈ చిన్నారి చేసిన సంప్రదాయ నాట్యం సమ్మోహనంగా సాగింది.

## నేను ఈ మట్టి గణపతినే పూజిస్తా : సినీ యాక్టర్ తనికెళ్ల భరణి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని సినీ యాక్టర్ తనికెళ్ల భరణి పేర్కొన్నారు. ఆదివారం మట్టి గణపతిని శ్రీ కృష్ణ నగర్ లో తన ఇంటివద్ద అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా తనకు మట్టి గణపతి అందిస్తున్నారని, ఈ గణపతి కే పూజలు చేస్తామని, గత 15 ఏళ్లగా వాసవి సంఘం చేస్తున్న మట్టి గణపతి ప్రచారం, పంపిణీ, మట్టి గణపతి ప్రతిష్ఠ అభినందనీయమని, ప్రతి ఒక్కరు మట్టి గణపతి ని పూజించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రచారం చేస్తున్న యువతను అభినందించారు. సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ, వాసవి సంఘం ప్రతినిధులు సూర్య రావు, శ్రీనివాస్ రావు, బుజ్జి, ప్రసాద్ బాబు, మహేష్. భారత్ , నవీన్ పాటు పాల్గొన్నారు. రంజిత్, రాంజీ, శ్రవణ్, నరేష్, యతి రాజ్, మణికంఠ, లక్ష్మి రావు తదితరులు పాల్గొన్నారు.

# రాంచందర్ రావును మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తన విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి మల్కాజిగిరికి వచ్చిన అనంతరం వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆదివారం బీజేపీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రాంచందర్ రావు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ... గత 8 నెలలుగా తాను విదేశాల్లో ఉన్న కారణంగా, నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర కమల రథసారధి రాంచందర్ రావు ను కలవలేక పోయానని చెప్పారు. కొద్ది రోజుల క్రితమే తాను ఇక్కడికి వచ్చానని తెలిపారు. నేడు మర్యాద పూర్వకంగా తాను ఆయనను కలిసి శుభాభినందనలు తెలియజేసినట్లు కార్పొరేటర్ రాజ్యలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వినాయక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలను గుర్తించి డివిజన్‌లో అభివృద్ధి కార్పొరేటర్ ధర్పల్లి




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కాలనీల అభివృద్ధికి సకాలంలో నిధులు విడుదల చేయడం వలనే మౌలిక సదుపాయాల కల్పన జరుగుతుందని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు . డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కాలనీలో 72 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సి.సి. రోడ్లను కాలనీవాసులతో కలిసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సహకారంతో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గుంతల మయమైన రోడ్లతో అవస్థలు గురైన కాలనీవాసుల కష్టాలు తీరే విధంగా కాలనీలో అన్ని రోడ్లను కొత్తగా వేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇకపై కృష్ణానగర్ కాలనీని సమస్యలేని కాలనీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. అలాగే కాలనీ ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా శుభ్రతకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎన్. కృష్ణ,ఎం.రామకృష్ణ,చంద్రశేఖర్,వెంకటేశ్వర్ రావు,నల్గొండ శ్రీను, యాదగిరి,వెంకటేశ్వర్లు మరియు కాంగ్రెస్ నాయకులు పల్సమ్ శ్రీధర్ గౌడ్, అనసూయ,ప్రవీణ్ రెడ్డి,రోహిత్,నరేందర్,హరీష్,వెంకట్,నరేష్ పాల్గొన్నారు.

## సి.పి.ఐ. అగ్రనేత–మాజీ ఎం.పి. సురవరం సుధాకర్‌రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించిన కార్వాన్ నేత వాసం కుమార్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః సి.పి.ఐ. అగ్రనేత,మాజీ ఎం.పి. సురవరం సుధాకర్‌రెడ్డి (83) కన్నుమూశారు. కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ,నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ సందర్భంగా కార్వాన్‌లో సి.పి.ఐ. నేతలు వాసం కుమార్ తదితరులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా వాసం కుమార్ ఆదివారం నారాయణగూడలోని పార్టీ ప్రధాన కార్యాలయం అయిన మగ్దుం భవన్‌కు వెళ్ళి,సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు అర్పించి,కుటుంబీకులకు తనవంతు ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కింద్రావుపల్లి గామంలో 1942లో మార్చి,25న జన్మించిరారని,ఆయన 1998లో,2004లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గంనుంచి పోటీచేసి ఘన విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. సురవరం సుధాకర్‌రెడ్డి ప్రారంభంలో విద్యార్థి విభాగంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్.నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి,అంచెలంచెలుగా సి.పి.ఐ. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి స్థాయికి ఏదిగారని ఆయన గుర్తు చేశారు. ఆయన 2012నుంచి 2019వరకు సి.పి.ఐ. జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని,ఆయన తండ్రి సురవరం వెంకట్రామిరెడ్డి అని,ఆయన స్వతహాగా



స్వాతంత్ర్య సమరయోధుడని, తెలంగాణ సాయుధ పోరాటంలోకూడ ఎంతో కీలకపాత్రను పోషించారని ఆయన గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉధ్యమానికి తమవంతు పూర్తి మద్దతును ప్రకటించారని,ఆయన 1974లో విజయలక్ష్మితో వివాహం చేసుకున్నారని,ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారని,నేడు ఆయన లేని లోటు పార్టీ,బడుగు,బలహీనవర్గాలకు,పీడిత,తాడిత వర్గాలకు తీరనిలోటుకు గురిచేసందన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులపై జరుగుతున్న అన్యాయాలను తిప్పికొట్టాలి

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24: అయ్యప్ప భక్తులపై జరుగుతున్న అన్యాయాలను రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిలభారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ క్రియాశీలక సభ్యుడు డాక్టర్ బ్యాళ్ల ఈశ్వరయ్య గురుస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల అఖిల భారత అయ్యప్పచిన్ముద్ర సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నాలుగు రాష్ట్రల ట్రస్ట్ సభ్యులు సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమావేశంలో ట్రస్ట్ కార్యాచరణ విధానాలను చర్చించడం జరిగిందని వివరించారు. వివిధ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా ట్రస్ట్ సభ్యుల సమక్షంలో కమిటీ ఏర్పాటు దిశగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అయ్యప్ప సేవలో ముందుండే వారందరిని అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ ద్వారా ఏకతాటిపై తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అయ్యప్ప భక్తులకు నిస్వార్ధమైన సేవలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి అయ్యప్ప భక్తులు 50 శాతం వరకు శబరిమలకు వెళ్లడం జరుగుతుందన్నారు . ఇతర రాష్ట్రాల అయ్యప్ప స్వామి భక్తులతో పోలిస్తే తెలుగు రాష్ట్రల భక్తులకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వంతో తెలుగు రాష్ట్రల ప్రభుత్వ సహకారంతో అయ్యప్పల రక్షణ సేవాకై ట్ర ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు అది మోహన్ రెడ్డి , రుద్ర కోటేశ్వరావు, సిరిసేటి రాజేష్ గౌడ్, కర్కా సిద్దు, డా . బాలు లెంకల , ఆనంత రావు, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా మైదానాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ మహంకాళి అమ్మ తోట లో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన క్రీడా మైదానం (గ్రౌండ్) ను ఆదివారం స్థానిక కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక యువతకు క్రీడల ద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకునే అవకాశాలు లభిస్తాయని, జిహెచ్ఎంసి ద్వారా మరిన్ని సదుపాయాలు అందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు లింగాల దశరథ్ గౌడ్, కరుణాసాగర్, రామాపురం శ్రీనివాస్, అనిల్, మాంకాళి తోట ప్రెసిడెంట్ యోగిరాజ్, వైస్ ప్రెసిడెంట్ వినేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్, కృష్ణ, వినోద్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, అమన్ సింగ్, శ్రీశైలం, భరత్ స్థానిక నాయకులు, యువత, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం : సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి.మట్టయ్యా

సిటీ బ్యూరో,మేజర్‌న్యూస్ః వినాయక చవితిని పురస్కరించుకుని ఆదివారం సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో వినాయక మండలను ప్రతిష్టించే నిర్వాహకులతో కోఠి ఐ.ఎం.ఏ.హాల్‌ప్రత్యే కంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సమావేశానికి సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ పి. నరసింహా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏ.సి.పి. మట్టయ్యా వినాయక మండపాల నిర్వాహకులనుద్దేశించి మాట్లాడుతూ రాబోవు వినాయక నవరాత్రీ ఉత్సవాలను ప్రశాంత



వాతావరణంలో నిర్వహించి, తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని, శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా అన్ని రకాలుగా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ పి. నరసింహా, డి.ఐ. ధర్మారావు,ఎస్.ఐ.లు సాయిరాం,స్వామి, వేణు,అలీతోపాటు గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.జె.పి.ఎస్సీ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు రాజేందర్‌కుమార్ డిగాన్ అంతిమయాత్ర

### –పురవీధుల్లో ప్రత్యేకంగా స్వాగత వేదికలు ఏర్పాచేసి ఘనంగా నివాళులు అర్పించిన బి.జె.పి,నేతలు బస్తీ సంఘాల ప్రతినిధులు..




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడకు చెందిన ప్రముఖ బి.జె.పి. నే త,సంఘ సేపకుడు,బి.జె.పి. ఏస్సీ మోర్చా గోల్కొండ జిల్లా అధ్యక్షులు రాజేందర్‌కుమార్ డిగాన్ అంతిమ యాత్ర ఆదివారం మధ్యాహ్నం జియాగూడ బసవ మండపంలోని ఆయన స్వగృహంనుంచి పురవీధులగుండా, కుటుంబీకులు, బంధుమిత్రులు,వివిధ పార్టీల నేతలు,సంఘ సేవకులు,బస్తీ సంఘాల ప్రజలు,ఆత్మీయులు, బంధు,మిత్రులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, ఆయన పార్థిక దేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి తగిన ధైర్యాన్ని నింపారు. ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన రాజేందర్ కుమార్ డిగాన్ స్థానిక ప్రజల్లో ఎంతో మన్యోన్యంగా ఉంటూ,వారికి అన్ని విధాలుగా పార్టీ తరపున అండగా నిలిచేవారు. స్థానిక సమస్యలను ఆయన చాలా ఏళ్లుగా రాజీలేని పోరాటంను చేపట్టారు. అంతేగాక,ఆయన మత ఘర్షణల సమయంలో యువకులను శాంతపర్చి,మత కలహాలు జరుగకుండా తనవంతు సేవలు అందించార ని స్థానికులు గుర్తుచేశారు. . బల్దియా,సాధారణ, అసెంబ్లీ,పార్లమెంట్ ఏన్నికల్లోకూడ జియాగూడ డివిజన్‌నుంచి ఆయన పార్టీకి ఏనలేని సేవలు అందించారు. ఈ సందర్భంగా ఈ అంతిమ యాత బసవ మండపంనుంచి బయలుదేరి,జియాగూడ 2జె బస్‌స్టాప్,గోపి హోటల్,పురాణపూల్ చౌరస్తానుంచి పురాణాపూల్‌లోని శివాలయ ఘాట్‌కు బయలుదేరింది. అక్కడ ఆయన కుటుంబీలు పార్థివ దేహానికి చితినిఅంటించి ఘనంగా నివాళులులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ బోయిని దర్శన్,బి.జె.పి. నేతలు సుదర్శన్,లక్ష్మినారాయణ,కాంతిలాల్,నవ భారత సంఘం నేతలు మధిర సత్యనారాయణ,మహేష్ తోపాటు వందలాది మంది అత్మీయులు,స్నేహితులు,బంధుమిత్రులు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

## వినాయక మండప సమావేశంలో ఏ.సి.పి. మట్టయ్యా–ఇన్‌స్పెక్టర్ పి. నరసింహను సత్కరించిన జైన్ మైనార్టీ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కోఠిలోని ఐ.ఎం.ఏ.హాల్‌లో సుల్తాన్‌బజార్ పోలీస ఇన్‌స్పెక్టర్ పి. నరసింహా ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపాల నిర్వాకులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సుల్తాన్‌బజార్ డివిజన్ ఏ.సి.పి. మట్టయ్య,సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ పి. నరసింహ,డి.ఐ. ధర్మారావు,ఎస్.ఐ.స్వామి,సాయిరాం,వేణు,అలీలను ఆదివారం జైన్ మైనార్టీ కౌన్సిల్ కార్యదర్శి రిథేష్ జాగిర్దార్,శ్రీగుజరాతి ప్రగతి సమాజ్ కమిటీ సభ్యులు భారతి బెహెన్,సంఘ సేవకులు భరత్ చందా ఘనంగా సత్కరించారు.

## కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో,

# విద్యార్థులకు ఆర్థిక చేయూత



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: దిల్షుక్ నగర్ లోని కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక చేయూతనిస్తూ,6 మంది విద్యార్థులకు స్కాలర్షిప్స్ ను కమ్మ సేవ సంఘం ప్రెసిడెంట్ కొల్లి నాగేంద్రరావు, ప్రధానకార్యదర్శి ఎస్వి కృష్ణ ప్రసాద్ వడ్లమూడి మహారాజు చౌదరి, వైస్ ప్రెసిడెంట్ వి. బాపినీడు వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణమూర్తి, ట్రెజరర్, కార్యవర్గ సభ్యులు సమక్షంలో విద్యార్థులకు అందచేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కమ్మ సేవ సంఘానికి ధన్యవాదాలు తెలిపారు

**ఆర్థిక చేయూతను అందుకున్న విద్యార్థుల వివరాలు**

1.తాతినేని ఉదయ ఆదిత్య, కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజ్ రూ. 70000, 2.మందపాటి సాయి తేజ, కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజ్ రూ. 29500, 3. తూము తనవి, గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ రూ. 85100

4. సోమవరపు నాగలక్ష్మి ,సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజ్ రూ. 83000, 5. జి కేతన క్షేత్ర, స్టాండ్లీ ఇంజనీరింగ్ కాలేజ్ , రూ. 50100, 6. ఎం తీక్షిని, కేశవ్ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజ్ రూ .62000

# బీఆర్ఎస్‌కు గుడ్ బై...

# 'కాంగ్రెస్'లో చేరిన చెన్నారెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : నేరేడ్‌మెట్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు చెన్నారెడ్డి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆది వారం ఆయన, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రె స్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంప ల్లి హన్మంతరావు, ఆయనకు కాంగ్రెస్ కండు వా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంత రం చెన్నారెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆశీస్సులతో కాంగ్రె స్ పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాన న్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజాలింగం, సీనియర్ నాయకు లు శ్రీనివాస్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు ఎస్ఆర్ ప్రసాద్, ఇందిరా ప్రియదర్శిని చంద్రశే ఖర్ ల సంపూర్ణ మద్దతుతో తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెన్నారెడ్డి తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సంక్షేమ మే ఊపిరిగా ముందడుగు వేస్తున్న మైనంపల్లి హన్మంతరావు అడుగుజాడల్లో తాను నడుస్తానని తెలిపారు.ఆయన మాటే తనకు శాసనమన్నారు. నాయకుల అందరి సహకారంతో నేరేడ్ మెట్ డివిజన్ లోకాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి తన శాయశక్తు లా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. తనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న మైనంప ల్లి హన్మంతరావుకు, తనకు మద్దతుగా నిలి చిన డివిజన్ నాయకులకు చెన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మనోహరం నృత్య నాటక సౌరభం



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో నృత్య నాటక సౌరభం రసజ్ఞ ప్రేక్షకుల కళ్ళను కట్టిపడేసింది. వర్ణ ఆర్ట్స్ నాట్య గురువు స్మితా మాధవ్ బృందం ప్రదర్శించిన భరత నృత్యాంశాలు మనోహరంగా ఆకట్టుకున్నాయి. తొలుత పుష్పాంజలితో ప్రారంభించి భారతీయ ఆత్మను చాటి చెప్పారు. అనంతరం వ్యాస మహాభారతం ఆదిపర్వంలోని భక్తి రసాలను ఆత్మావత్ సర్వ భూతేషు నృత్య రూపకం ఆద్యంతం అద్భుతంగా సాగింది. ప్రేమ, దేశభక్తి, మానవతావాదం అన్నిటిని కళ్ళకు కట్టేలా ప్రదర్శించి హర్షద్వానాలందుకున్నారు. అన్ని రంగాల్లోను మహిళలు ముందున్నారని "యత్ర నార్యస్తు పూజ్యంతే" తిల్లానా అంశంలో మహిళా శక్తిని చాటి చెప్పారు. స్మితా మాధవ్ నృత్య దర్శకత్వం వహించి నర్తించిన ఈ నృత్యాంశాలలో ఆమెతో పాటు భార్గవి పరమేశ్వరన్, అదితి నారాయణన్, నయన గులాటి తదితరులు ప్రదర్శించారు. అనంతరం స్వర్గీయ గరికపాటి ఉదయభాను అనువదించి రూపకల్పన చేసి దర్శకత్వం వహించిన ప్రఖ్యాత నాటకం చరణదాస్ చోర్ జానపద నాటకాన్ని భూమిక కళాకారులు ప్రదర్శించి గొప్ప సందేశాన్ని చాటారు. హబీబ్ తన్వీర్ హిందీలో చేసిన నాటకాన్ని తెలుగులో తీర్చిదిద్ది మూడు నందులు కైవసం చేసుకున్న ఈ నాటకంలో దొంగల్లోను మంచి దొంగలు



ఉంటారని చాటి చెప్పింది. దొంగ తనకంటూ కొన్ని నియమాలు పెట్టుకుని తన జీవితాన్ని ఎలా మలుపులు తిరిగిందో ఈ నాటకం కళ్ళకు అద్దింది. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో తెలుగు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ వెలుదండ నిత్యానందరావు, గోథె జెంత్రం డైరెక్టర్ అమితా దేశాయ్, తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ అధ్యక్షురాలు కాల్వ సుజాత పాల్గొని కళాకారులను సత్కరించారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి విలక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని అభినందించారు. తెలంగాణ సంగీత నాటక అకాడమి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా డాక్టర్ అలేఖ్య పుంజాలను ఘనంగా సత్కరించారు. సంవత్సరం కాలంలో అనేక కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. దక్షిణామూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించగా, కార్యక్రమాన్ని ఆర్.వినోద్ కుమార్ పర్యవేక్షించారు.

## కేటీఆర్ సూచనలు అందరం ఆచరిద్దాం....

## ప్రతి ఒక్కరు పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలి

### రవీందర్ యాదవ్



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశం విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సూచనలు ప్రతి ఒక్కరు పాటించాలి అన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో పని చేయాలి అన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్పితే కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు అన్నారు. శేరిలింగంపల్లిలో మొదటి నుంచి పార్టీ కోసం పని చేసే వారికి రానున్న రోజుల్లో మంచి అవకాశాలు ఉంటాయి అన్నారు. కార్యకర్తలు పార్టీకి బలం అని కేటీఆర్ చెప్పారని, అదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పని చేయాలి అన్నారు. సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్ ల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు అని హర్షం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లిలో బీ ఆర్ ఎస్ పార్టీ బలంగా ఉంది అన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది అని రవీందర్ యాదవ్ తెలిపారు.

## ఎర్రగడ్డ డివిజన్ సమస్యలపై పాదయాత్ర

### జూబ్లిహిల్స్ ఉప ఉన్నికపై కార్యకర్తలకు దిశా నిర్దేశం



బోరబండ, మేజర్‌న్యూస్ : జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్‌లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆదివారం పలు బస్తీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సారధీనగర్ సొసైటీ, శంకర్‌లాల్ నగర్, ప్రేమ్ నగర్‌లలో సమస్యలపై తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మరియు కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనుగాల వెంకటరమణారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్‌బిన్ అహ్మద్ కలిసి ఎర్రగడ్డ డివిజన్‌లోని సమస్యలను తెలుసుకుని అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాబోయే జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక గురించి డివిజన్ నాయకులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ కో-ఆర్టీనేటర్ రమేష్ నాయక్, దూడల రవిగౌడ్, మొహ్సిన్ ఖురేషి, కృష్ణ కుమార్, సలాం, ఇమ్రాన్ ఘౌస్, రషీద్, శశి కుమార్, యూకమ్మ, యూసఫ్ బీ, కుమారి, రాజుమణి, నరేష్ కురుమ పలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చందానగర్ రైల్వే వంతెన కింద నిలిచిన

# నీటిలో పడి యువకుడు మృతి



చందానగర్, మేజర్ న్యూస్ : చందానగర్ పాపిరెడ్డి కాలనీలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి కింద నిలిచిన నీటిలో పడి యువకుడు మృతి చెందాడు.గత 45 రోజులుగా చందానగర్ రైల్వే అండర్‌పాస్ కింద నీరు నిలిచిపోవడం వల్ల స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు సమస్యపై వినతులు చేసినప్పటికీ, అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈరోజు యువకుడు ఆ ప్రాంతం దాటుతుండగా నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమే కారణం అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గాంధీనగర్ సౌత్, వినూత్న ఎన్‌క్లైవ్‌లలో పారుతున్న డ్రైనేజీ మురుగు నీరు

- కాలనీల్లో పర్యటించి సమస్యను పరిశీలించిన కటికరెడ్డి అరవింద్‌రెడ్డి
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సహకారంతో త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న అరవింద్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్:బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్ సౌత్ కాలనీ, వినూత్న ఎన్‌క్లైవ్ కాలనీలలో డ్రైనేజీ మురుగు నీరు ఏరులై పారుతుంది. గత కొన్ని రోజులుగా సమస్య తీవ్రంగా ఉండడంతో కాలనీల వాసుల ఈ విషయాన్ని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కటికరె డ్డి అరవింద్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆదివారం ఆయన కాలనీలలో పర్యటించి సమస్యను పరిశీలించారు. కాలనీలలో డ్రైనేజీ మురుగు నీరు ఏరులై పారుతున్నా కూడా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమైన విషయమని, మురుగు మూలంగా ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వాపోయారు. సమస్యను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అతిత్వరలో సమస్య పరిష్కారానాకి కృషి చేస్తానని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి కాలనీల వాసులకు హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నూతన గ్లోబల్ ఇన్ఫ్లుయెంజా టీకా మార్గదర్శకాలను స్వీకరించిన భారత్

**- నివారణ జాగ్రత్తలకు ( ప్రివెన్షన్ కేర్) ప్రాధాన్యత ఇవ్వవలసిన తక్షణ అవసరం పై దృష్టి...**

**- ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సులకు అనుగుణంగా ఇన్ఫ్లుయెంజా టీకా...**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: జైడస్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ ( "జైడస్" అని పిలువబడే దాని అనుబంధ సంస్థలు సంస్థలు సహా) ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసిన ఆధునీకరించిన ఇన్ఫ్లుయెంజా టీకా మార్గదర్శకాలకు మారడానికి సంబంధించి చర్చించడానికి హైదరాబాద్‌లో ప్రముఖ ఆరోగ్య సంరక్షణ నిపుణులను ఒకచోట చేర్చింది "హెల్త్ సింపోజియం".ప్రస్తుతం ఇన్ఫ్లుయెంజా ప్రపంచ ప్రజారోగ్య సవాలుగా కొనసాగుతోంది.., ముఖ్యంగా ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 400,000 శ్వాసకోశ సంబంధిత మరణాలతో పాటు మరో 300,000 మరణాలకు కారణమవుతోంది. %ఖూ%, యూరప్ వంటి ప్రాంతాలలో దాదాపు సగం జనాభా ప్రతీ ఏడాది నిర్దేశించిన ఫ్లూ టీకాలు పొందుతారు. భారత్ లో దాని యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ ద్వారా అనేక క్షీణింప జేసే చిన్నారుల వ్యాక్సిన్ వ్యాధులను నివారించడంలో, నియంత్రించడంలో అద్భుతమైన పురోగతి సాధించింది. అయితే మొత్తం జనాభాలో 1.5% కంటే తక్కువ మందికి మాత్రమే ఫ్లూ టీకాలు వేయడం అనేది ఈ శాతాన్ని పెంచాల్సిన ప్రాధాన్యతను తెలియజేస్తుంది. దీనికి సంబంధించి జైడస్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షార్విల్ పటేల్ మాట్లాడుతూ.., "నివారణ అనేది మంచి ఆరోగ్యానికి పునాది, ప్రజలను రక్షించడానికి వారి శ్రేయస్సును మెరుగుపరచడానికి టీకాలు అత్యంత ప్రభావవంతమైన సాధనాల్లో ఒకటిగా ఉన్నాయి. ఇన్ఫ్లుయెంజా తిరిగి సోకే సమస్యాత్మక లక్షణంతో కాలానుగుణ వ్యాప్తికి కారణమవుతుంది. అంతేకాకుండా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలపై గణనీయమైన ఒత్తిడిని పెంచుతుంది. వ్యాధి సోకడాన్ని తగ్గించడంలో, అనారోగ్యం తీవ్రతను తగ్గించడంలో, సమస్యలను నివారించడంలో, ముఖ్యంగా అధిక-ప్రమాదకర పరిస్థితుల సమయంలో టీకాలు వేయడం చాలా అవసరం. జైడస్‌లో.., ఇన్ఫ్లుయెంజా టీకాను సమర్థించడం ద్వార.. సామాజిక సంరక్షణలో, ప్రజారోగ్యాన్ని కాపాడడంలో దాని కీలక పాత్ర గురించి అవగాహన పెంచుతూ నివారణ ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడానికి మేము అంకితభావంతో కృషి చేస్తున్నామని" తెలిపారు.ఉత్తరార్ధగోళ జాతులపై %ఔనూ% సూచించిన 2025-26 సిఫార్సుల ప్రకారం., మార్చి 2020 నుండి సహజంగా ప్రసరించే %దీ/ఘుఋుస్త్రఘ్ఘు% వైరస్‌లు నిరంతరం లేకపోవడం సంక్రమణ ప్రమాదాన్ని చాలా తక్కువగా సూచిస్తుంది. ఫలితంగా, క్వాడ్రివాలెంట్ ఇన్ఫ్లుఎంజా వ్యాక్సిన్‌లలో బి /యమగాట యాంటిజెన్‌ను చేర్చడం ఇకపై అవసరం లేదని భావించబడుతుంది. ఈ మార్గదర్శకానికి అనుగుణంగా, అమెరికా లోని సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ 2024%-%25 సీజన్ నుండి యునైటెడ్ స్టేట్స్‌లోని అన్ని ఇన్ఫ్లుఎంజా వ్యాక్సిన్‌ల నుండి %దీ/ఘుఋుస్త్రఘ్ఘు% భాగాన్ని తొలగించింది. ప్రపంచ నిఘా డేటా ఆధారంగా ఈ నిర్ణయం, టీకా కూర్పును ఆప్టిమైజ్ చేయడానికి, సామర్థ్యాన్ని పెంచడానికి, తయారీ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది.భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్, ఇన్ఫ్లుఎంజా , ఇన్ఫ్లుఎంజా లాంటి అనారోగ్యాలను నివారించడానికి వ్యాక్సిన్‌లోని తాజా అనుకునరునలు స్వీకరించడం ద్వారా ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని కూడా సూచించింది,. ఇవి ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యలుగా ఉద్భవిస్తున్నాయి. ఈ వ్యాధి శిశువులు, వృద్ధులు , దీర్ఘకాలిక ఆరోగ్య పరిస్థితులు ఉన్న వ్యక్తులతో సహా దుర్బల సమూహాలపై అసమాన భారాన్ని మోపుతుంది.భారతదేశంలో ఇన్ఫ్లుఎంజా ఏడాది పొడవునా సంభవిస్తుంది.., వర్షాకాలం, శీతాకాల నెలల్లో ఉధృతంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం, ఈ వ్యాధి గణనీయమైన అనారోగ్యం, మరణాలకు కారణమవుతుంది, అయితే పరిమితమైన సాధారణ పరీక్షలు, తగినంత నిఘా లేకపోవడం ఇన్ఫ్లుఎంజా మరణానికి కారణమని అరుదుగా ధృవీకరించబడటం కారణంగా ఇన్ఫ్లుఎంజా సంబంధిత మరణాల నిజమైన సంఖ్యను సంగ్రహించడం కష్టం. ఇన్ఫ్లుఎంజాతో సంబంధం ఉన్న 1.27 లక్షల వార్షిక మరణాలలో, దాదాపు 65% 65 ఏళ్లు పైబడిన పెద్దలలో సంభవిస్తుండగా, 15-20% ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో కనిపిస్తున్నాయని అంచనాలు సూచిస్తున్నాయి. ఈ ధోరణులు జాతీయంగా నిర్వచించబడిన ప్రధాన సమూహాలకు వార్షిక టీకాలు వేయవలసిన అత్యవసర అవసరాన్ని హైలైట్ చేస్తాయి, ప్రస్తుతం చెలామణిలో ఉన్న జాతులకు అనుగుణంగా వ్యాక్సిన్ సూత్రీకరణలు ఉంటాయి. భారతదేశంలో ఫ్లూ వ్యాక్సిన్ల అతిపెద్ద తయారీదారులలో ఒకరైన జైడస్, ఇన్ఫ్లుఎంజా, ఇన్ఫ్లుఎంజా వంటి అనేక అనారోగ్యాలు, సంబంధిత సమస్యల నుండి జనాభాను రక్షించడానికి..... నివారణ ఆరోగ్య సంరక్షణ ( ప్రివెన్షియల్ హెల్త్ కేర్) కోసం సకాలంలో టీకాలు వేయాలని సమర్థించింది. ఇన్ఫ్లుఎంజా అనేది ఇన్ఫ్లుఎంజా వైరస్ల వల్ల కలిగే అత్యంత అంటువ్యాధి, శ్వాసకోశ సంక్రమణ. ఇది దగ్గుతున్నప్పుడు లేదా తుమ్ముతున్నప్పుడు విడుదలయ్యే గాలి తుంపర్ల ద్వారా, వ్యాధి సోకిన వ్యక్తులు లేదా కలుషితమైన ప్రాంతాల్లో ప్రత్యక్ష ఉన్న వ్యక్తి నుండి వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది.

## మలబార్ గోల్డ్ డైమండ్స్ నుండి సరికొత్త రత్నాభరణాల సేకరణ 'వ్యాన' ఆవిష్కరణ

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్, ఆధునిక భారతీయ మహిళా ప్రత్యేకతను ప్రతిబింబించే అద్భుత రత్నాభరణాల సేకరణ లి'వ్యాన'లిను ఘనంగా ఆవిష్కరించింది. "ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ, వేడుక చేసుకునే అభరణం" అనే భావనతో రూపొందించిన వ్యాన, మహిళల వ్యక్తిత్వం, బలం, స్వీయవ్యక్తీకరణకు ప్రతీకగా నిలుస్తుంది.18 మరియు 22 క్యారట్ల బంగారంతో తయారైన ఈ సేకరణలో వజ్రాల తేజస్సు, రత్నాల వర్ణరంజిత శక్తి సమ్మేళనమై, ట్రెండీగా, తేలికగా ధరించగలిగే డిజైన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆధునిక కాలానికి అనుగుణంగా మారుతూ, వివిధ సంప్రదాయాల్లో సులభంగా ఒదిగిపోగల ఈ ఆభరణాలు, స్త్రీల బహుముఖ ప్రజ్ఞకు ప్రతిబింబమని మలబార్ చెబుతోంది.ఆవిష్కరణ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ, "వ్యాన అనేది కేవలం ఆభరణాల సేకరణ మాత్రమే కాదు, మహిళా స్ఫూర్తి యొక్క అనేక ఛాయలకు ప్రశంస. ప్రతి రత్నం ఒక మహిళా బలం, దయ, వ్యక్తిత్వం కథ చెబుతుంది" అని అన్నారు.వ్యాన ఆవిష్కరణకు అనుసంధానంగా, మలబార్ బ్రాండ్ అంబాసిడర్ శ్రీనిధి శెట్టి "జస్ట్ లైక్ మీ ప్రచారంలో పాల్గొని సేకరణ స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఆమె ఆక్వామెరిన్ లాగా ప్రశాంతత, పింక్ టోపాజ్ లాంటి సొగసు, ఎమరాల్డ్ లాంటి శక్తివంతమైన లక్షణాలను ప్రతినిధ్యం వహించారు.అదేవిధంగా, జేమ్ స్టోన్ జిల్లరీ ఫెస్టివల్ ప్రచారం లో భాగంగా వినియోగదారులకు రత్నాలు, అన్‌కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25% వరకు ప్రత్యేక రాయితీ లభిస్తుంది. ఈ ఆఫర్ సెప్టెంబర్ 7, 2025



వరకు అందుబాటులో ఉంటుంది.ప్రస్తుతం 13 దేశాల్లో 400కి పైగా షోరూములు కలిగిన మలబార్, నాణ్యత, విశ్వసనీయత, కస్టమర్-ఫస్ట్ తత్వానికి ప్రసిద్ధి చెందింది. 25,000 మందికి పైగా నిపుణుల బృందం మద్దతుతో, సంస్థ 15 మిలియన్లకు పైగా కస్టమర్ల విశ్వాసాన్ని సంపాదించుకుంది.ప్రతి ఆభరణం 100% హెచ్ . యు.డి ధృవీకరణ, జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారం %ు% వజ్రాలపై పూర్తి మార్పిడి విలువ, కొనుగోలుకు ఒక సంవత్సరపు ఉచిత బీమా వంటి లిలి'మలబార్ ప్రామిసెస్'లిలితో వినియోగదారులకు అందుబాటులో ఉంది.వాణిజ్యానికి అతీతంగా, మలబార్ గోల్డ్ %ు% డైమండ్స్ సమాజాభివృద్ధికి కట్టుబడి, తమ లాభాల్లో 5%ను విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణం, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, ఆకలి నిర్మూలన వంటి %జూ=% కార్యక్రమాలకు కేటాయిస్తోంది.

# వెల్దండ రాంచంద్రారెడ్డికి బికెఆర్, కాంగ్రెస్ నేతల నివాళి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు వెల్దండ జైపాల్‌రెడ్డి తండ్రి వెల్దండ రాంచంద్రారెడ్డి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 23న నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం, తిరుమలాపూర్ గ్రామంలో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలు ఆదివారం తిరుమలాపూర్ గ్రామానికి చేరుకొని రాంచంద్రారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం వారు సి.ఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు జైపాల్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు వివరించారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, రేవంత్‌రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు.

## కమ్యూనిస్టు యోధుడు దివంగత సురవరం సుధాకర్ రెడ్డికి రెడ్డి కాలనీ అసోసియేషన్ ఘన నివాళులు




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు,మాజి పార్లమెంటు సభ్యులు సిపిఐ పార్టీకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సురవరం సుధాకర్ రెడ్డి పరమపదించిన సందర్భంగా రెడ్డి కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీకి హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఐఎన్టీయుసీ ట్రేడ్ యూనియన్ నాయకుడు కె రాజిరెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి బుడుగు బలహీన వర్గ ప్రజలకు కార్మిక,కర్షక, ఉద్యోగ ఉపాధ్యాయ వర్గానికి ఎన్నో హక్కులు సాధించి పెట్టీన మహానేత అని కొనియాడారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన కార్యదర్శి గా మరియు జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన మహానేత ను కోల్పోవడం బాధాకరమన్నారు. అనగారిన వర్గాలకు కార్మిక,కర్షక వర్గానికి తీరని లోటని పేర్కొంటు వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో కె.వెంకట్ రెడ్డి కాలనీ అధ్యక్షులు,జి.శ్రీనివాస్ రెడ్డి కాలనీ కార్యదర్శితో పాటు, కె.అంజిరెడ్డి,జి.ఎన్.రెడ్డి,యం.దామోదర్ రెడ్డి. ఎన్.యాదగిరి రెడ్డి, కె.స్వామిరెడ్డి, అంజయ్య, డి.ఎన్.రెడ్డి,మనోహర్ రెడ్డి, గోపాల్ రెడ్డి,శేఖర్ రెడ్డి,దైవప్ప, ఎల్.ఎన్.రెడ్డి తో పాటు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి నటించడం జరిగింది.

## కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎల్బీనగర్ ఏసీ పి , కృష్ణయ్య సూచించారు. ఆదివారం ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సిఐ వినోద్ కుమార్ తో కలిసి మాట్లాడారు. కొండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రా లు జూధాన్ని నిర్వహించరాదని, అర్ధరాత్రి వరకు డిజె సాంగ్ చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలిగించొద్ద ని చెప్పారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదని అన్నారు. ట్రాఫిక్కు అసౌకర్యం కలిగేలా మండపాలు ఏర్పాటు చేయకూడదని, చుట్టుపక్కల తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే 100, కమిషనరేట్ లోని కంట్రోల్ రూమ్ కి సమాచారం అందించాలని సూచించారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తాం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీ, వీరన్న గుట్ట ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లోని ఆయా కాలనీలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన మౌనిక వసతులను కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు చంద్రారెడ్డి, దామోదర్ గౌడ్, సురేందర్ రెడ్డి, నరసింహా యాదవ్, రవికుమార్, జయ తేజ, రమేష్ చారి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.